క్లుప్తంగా

చిత్తూరులో సీఎం కప్ పోటీలు



క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ అందిస్తున్న శిక్షకులు

ఏలూరు రూరల్: మే 1వ తేదీ నుంచి తిరుపతిలో సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా చీఫ్‌కోచ్ బి శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం ఏలూరు స్టేడియంలో జిల్లా జట్లకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో 5 రోజుల పాటు నిర్వహించనున్న సీఎం కప్ పోటీలకు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తరలిరానున్నారని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లకు స్పోర్ట్స్ కిట్ అందించామన్నారు. కబడ్డీ, ఖో–ఖో, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్‌తో పాటు పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారని వివరించారు. సెట్‌వెల్ సీఈఓ ఎండీ హెచ్ మెహర్రాజ్, కోచ్‌లు గణేష్, భవాణి తదితరులు జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో చేరండి



విద్యార్థులను జెడ్పీ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్న ఉపాధ్యాయులు

ఏలూరు రూరల్: పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులను చేసేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని మాదేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పువ్వులు అంజనేయులు అన్నారు. ఆదివారం జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జాలిపూడిలో పర్యటించారు. స్థానిక పాఠశాలలో 7వ తరగతి పూర్తి చేసిన 22 మంది విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, పథకాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాలబాలికలకు ట్రిపుల్ ఐటీ ప్రవేశాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యాకానుక, పాఠ్య పుస్తకాలు, గోరుముద్ద, రాగిజావ అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చిన్నారులను చేర్పించాలని విజ్ఞాపన పత్రం అందించారు.

సంక్షేమ పాలనతో ప్రజలకు మేలు

- ఏలూరు ఎమ్మెల్యే ఆళ్లనాని
- ఏలూరులో 97వ రోజు 'గడపగడపకూ'
- 6వ డివిజన్ భగ్గయ్యపేట ప్రాంతంలో పర్యటన

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచీ రాష్ట్రంలోని ప్రతి పేదవానికీ మేలు జరిగిందని, సంక్షేమ పాలనతో పేదలకు మెరుగైన జీవన పరిస్థితుల తీసుకువచ్చేందుకు ఆయన శ్రమిస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళనాని అన్నారు. ఏలూరు నగరంలో 97వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలోని చాటపర్రు రోడ్డులో భగ్గయ్యపేట ఎన్‌పీ రాజు కాలనీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లారు. 6వ డివిజన్ కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే నానికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళుతూ ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలు ఏ మేరకు ప్రజలకు చేరుతున్నాయో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా వింటూ వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలకు సిఫార్సు చేశారు. సాంకేతిక లోపంతో ఏదైనా పథకం అందకపోతే వాటిని సరిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికాలకు ఆదేశాలు జారీ చేశారు.



ఏలూరు 6వ డివిజన్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి అవసర వైద్య సహాయం అందించాలని సిబ్బందికి సూచిస్తున్న ఎమ్మెల్యే నాని



ఏలూరు వన్‌టౌన్‌లో గడపగడపకూ కార్యక్రమంలో వృద్ధురాలికి పథకాలు వివరించి, సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆళ్ళనాని

పేదలకు అండగా పథకాలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ళనాని మాట్లాడుతూ పేదల కుటుంబాల్లోని అవసరాలను గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేయటం ద్వారా వారికి అండగా నిలిచారని తెలిపారు. అమ్మవడి, విద్యాదీవెన, వసతిదీవెన, విద్యా కానుక వంటి పథకాలతోపాటు స్కూళ్లలో నాడు–నేడు అమలు చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిస్థాయిలో చెల్లిస్తూ ఎక్కడా ఆర్థిక ఇబ్బందులు లేకుండా భరోసా కల్పిస్తున్నారు. విదేశీ విద్యాదీవెన పథకం ప్రవేశపెట్టి ప్రపంచ దేశాల్లోని టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో ఉచితంగా చదువుకునేలా ఫీజులు మొత్తం ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు చేపట్టారని తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో కేవలం రూ.10 లక్షలు కొందరికే చెల్లించి చేతులు దులుపుకోగా, ప్రస్తుతం పూర్తిస్థాయిలో రూ.50 లక్షల వరకూ ఫీజులు మొత్తం చెల్లించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విదేశీ విద్యాదీవెన విస్తరించారని చెప్పారు. స్కూళ్లు తెరిచే నాటికే పిల్లలకు పాఠ్యపుస్తకాలు, బ్యాగ్, షూష్, బెల్ట్, అన్నీ అందిస్తూ పేదలకు ఉత్తమ విద్యను చేరువ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మంచెం మైబాబు, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, గరికిముక్కు జయకర్, తుమరాడ స్రవంతి, ఏఎంసీ డైరెక్టర్ మేతర సురేష్, పార్టీ నాయకులు బండారు కిరణ్‌కుమార్, పాలిమేర హరికృష్ణ, తోటకూర కిషోర్, కిలాడి దుర్గారావు, లీగల్‌సెల్ దొంగ రామాంజనేయులు, అయ్యంకి రాజు, గణేష్, కోయ సత్తిబాబు, వైఎస్‌వీ శివరావు, యల్లాపు మోజెస్, రావి నాని, పిట్టా ధనుంజయ్, బండ్లమూడి సునీల్, బడే భాయ్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, పీవో కృష్ణమూర్తి, ఎంహెచ్‌వో డాక్టర్ మాలతి, తహసీల్దార్ సోమశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

మేడే స్థూపాన్ని కూల్చడంపై నిరసన



మేడే స్థూపాన్ని కూల్చివేతకు నిరసనగా ధర్నా చేస్తున్న ఇఫ్టూ నాయకులు, కార్యకర్తలు

ఏలూరు (టూటౌన్): అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం మే డేని పురస్కరించుకుని ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న డ్రైవర్లు పంపుల చెరువు రోడ్డులోని వెహికల్ షెడ్డు వద్ద గోడ బయట జెండా దిమ్మను నిర్మించుకున్నారు. ఈ జెండా దిమ్మను కూల్చివేయడాన్ని నిరసిస్తూ ఆదివారం ఇఫ్టూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దిమ్మను కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడారు. కార్మికుల కష్టార్జితంతో నిర్మించిన మే డే జెండా దిమ్మను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికుల ధర్నాకు మద్దతుగా ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ సంఘీభావం తెలియజేసారు. ఇఫ్టూ నగర అధ్యక్షుడు కాకర్ల అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎర్రా శ్రీనివాసరావు, డి.వీరినాయుడు, గడసాల రాంబాబు, మంగం అప్పారావు, బి.వీరభద్రరావు, రంగాల నూకరాజు, మున్సిపల్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు శేఖర్ కుమార్, కార్యదర్శి పంతగాని రాజేష్, నాయులు పెద్దిరాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వాసవీ మాత జయంత్యుత్సవం



వాసవి మాతకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ళ నాని, మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు



వాసవీ మాత కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కరుణ, కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి సత్రంలో నిర్వహించిన వాసవి మాత జయంత్యుత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి నిర్వహించిన కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

స్థానిక అగ్రహారంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి మాత జయంత్యుత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గోపూజ, అనంతరం అమ్మవారికి పంచామృత సహిత వివిధ పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ చేశారు. అనంతరం సువాసినీలతో అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చెరుకూరి మల్లికార్జున శర్మ విశేష పూజలు నిర్వహించగా కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

జగనన్న కాలనీల్లో విద్యుత్ వెలుగులు

- రూ.77 లక్షలతో అభివృద్ధి పనులు
- ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల ఏర్పాటు
- ఇంటింటికీ కనెక్షన్



పైడిచింతపాడులో విద్యుత్ పనులు పూర్తిచేసిన అధికారులు



చాటపర్రుకాలనీలో స్తంభాల తరలింపు



మల్కాపురంలో విద్యుత్ స్తంభాలకు తీగలు లాగుతున్న సిబ్బంది

ఏలూరు రూరల్: జగనన్న కాలనీల్లో నివసించే పేదల ఇళ్లకు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఏలూరు మండలం, దెందులూరు నియోజకవర్గానికి ప్రభుత్వం రూ.77 లక్షలు ఖర్చు చేసింది. ఈ నిధులతో ట్రాన్స్‌పార్మర్ల ఏర్పాటు చేసి, వందలాది స్తంభాలు పాతి తీగలు ఏర్పాటు చేస్తున్నారు. లబ్ధిదారుడు ఒక్కొక్కరికీ ఒక మీటర్, బెండ్‌పైప్, 20 మీటర్ల సర్వీస్ అందించి, ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారు. దీని ఖర్చు రూ.3 వేలు ఉంటుంది. కొద్దిరోజులుగా చాటపర్రు సబ్‌స్టేషన వద్ద జగనన్న కాలనీ, కాపుల పేట, తిమ్మారావుగూడెం, జాలిపూడి వెలమపేట, మల్కా పురం కాలనీ, కొవ్వలి రోడ్డు, చింతమనేని కాలనీ, మాదేపల్లి చింతమనేని కాలనీ పైడి చింతపాడులోని జగనన్న కాలనీల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

24 గంటలు కరెంట్ సరఫరా

సబ్‌స్టేషన్ ద్వారా జగనన్న కాలనీల్లో నివసించే పేదల ఇళ్లకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిరంతరం కరెంట్ సరఫరా చేయనుంది. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో నివసించే ప్రజల కరెంట్ కష్టాలు ఎదుర్కొన్నారు. విద్యుత్ హెచ్చుతగ్గులు, కోతలు ఏర్పడ్డాయి. ఇళ్లకు నాణ్యమైన కరెంట్ సరఫరా కాలేదు. ఫలితంగా వేసవిలో ప్రజలు నానా కష్టాలు పడ్డారు. దీన్ని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న కాలనీ ప్రజలు భవిషత్తులో కరెంట్ కష్టాలు ఎదుర్కొనకుండా ముందుగానే సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తోంది. దీంతో కాలనీ ప్రజలకు నిరంతరం కరెంట్ సరఫరా కానుంది.

మౌలిక వసతుల కోసం రూ.కోట్లు ఖర్చు

మా గ్రామంలో పేదల ఇళ్లకు ఇంత తొందరగా కరెంట్ సరఫరా చేస్తారని అనుకోలేదు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క స్తంభం వేయాలంటే అధికారులు చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు వందలాది స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కాలనీల్లో మౌలిక వసతుల కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తోంది.

– ముంగర సంజీవ్‌కుమార్, కొల్లేరు వైసీపీ నాయకుడు

జగనన్న కాలనీలు పేదలకు వరం

పైడచింతపాడు లేఅవుట్‌లోని జగనన్నకాలనీలో ప్రభుత్వం రూ.40 లక్షలు ఖర్చు చేసి మెరక చేసింది. ఇప్పుడు ప్రతి ఇంటి ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు ఇస్తున్నారు. ఉచితంగా విద్యుత్, వాటర్ కనెక్షన్ ఇస్తున్నారు. పేదలు ఎంతో సంతోషంగా ఇల్లు నిర్మించుకుంటున్నారు. కొద్దిరోజుల్లో రోడ్లు, డ్రెయినేజీ సైతం నిర్మిస్తామని అధికారులు అంటున్నారు.

– ముంగర తిమోతీ, సర్పంచ్, పైడచింతపాడు

శక్తి కేంద్రంలో ప్రధాని మోదీ 'మన్‌కీ బాత్'

ఏలూరు (టూటౌన్): బీజేపీ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాంతినగర్‌లోని శక్తి కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ ప్రదర్శనను ఆదివారం ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం వీక్షించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ మండల కమిటీ అధ్యక్షుడు నడపన దాన భాస్కరరావు, నెరుసు నెలరాజు, చేకూరి గణపతి, ఇట్టాల కృష్ణారావు, కొప్పిశెట్టి వేణుగోపాల్, కొనికి కృష్ణ, శేషారావు, పుల్లారావు గుప్తా, గండికోట చిన రంగారావు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	14	అరటి కాయ (1)	05–07
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	64
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	56
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	05–07
బెండకాయలు	24	కంద	48
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	40
కాకర కాయలు	40–44	కీరా దోస	34
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	70
బీరకాయలు (పందిరి)	40	అల్లం	140
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	34	పాలకూర	10
దొండకాయలు	16	చుక్కకూర	10
బంగాళదుంపలు	22	తోటకూర	10
ఉల్లిపాయలు	18	గోంగూర	07
గోరుచిక్కుడు	38	పుదీనా	05
దోసకాయలు	14	బఠాణి	--
ఆనబకాయ (1)	10–15	క్యాప్సికమ్	56
పొట్లకాయ(1)	15–20	చిలకడదుంప	26

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	06
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	22
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	12
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	20

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	07
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	03
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	05
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	08
ఏలూరు – బీహెచ్‌ఈఎల్	22.15	34820	08
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	09.00	4794	--
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు – బెంగళూరు	14.00	4021	--
ఏలూరు –తిరుపతి	16.00	4830	20

నేటి బాలలు రేపటి జాతి సంపద



బాలలను అభినందిస్తున్న ఎమ్మెల్సీ సాబ్జీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నేటి బాలలు రేపటి జాతి సంపద, దేశం, సమాజంపై బాధ్యతను నేర్పుతూ వారిని తల్లిదండ్రులు పెంచాలని ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ పిలుపునిచ్చారు. స్థానిక సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో మొదటి హేలాపురి వేసవి ఉత్సవ కార్యక్రమాలు ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. తొలుత జరిగిన ప్రారంభ సభకు హేలాపురి వేసవి ఉత్సవం అధ్యక్షుడు కస్తూరి రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాబ్జీ మాట్లాడుతూ హేలాపురి నగరంలో ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం, మానవత సంస్థ, వివిధ రోటరీ, లయన్స్ క్లబ్బులు ఏటా నిర్వహిస్తున్న బాలల పండుగలు ఏలూరు నగర వాసులకు కనువిందు చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఈ ఉత్సవాల్లో చిన్నారులు ప్రదర్శిస్తున్న వారి హావభావాలు చూస్తుంటే ఎంతో ఆనందం కలుగుతోందన్నారు. హేలాపురి వేసవి ఉత్సవం కార్యక్రమంలో వయస్సుతో సంబంధం లేకుండా అందరూ ఆనందంగా, ఉత్సాహంగా వివిధ పోటీల్లో పాల్గొన్నారు. హేలాపురి బాలోత్సవం అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు, కమిటీ ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి నిర్మల, ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, సభ్యులు కేఎస్‌కే సత్యనారాయణ, మేతర అజయ్ బాబు, కోటిపల్లి రాజ్యలక్ష్మి, డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య, సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మరియట్ట, దేవినేని భాస్కరరావు, మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్తు ఏవో రజిని, ఎం ఆర్ కృష్ణారావు, పీ.కస్తూరిబాయ్, జే. సత్యనారాయణ రాజు, ఎం లక్ష్మి ,ఎస్. రవి, బీ. సుభాషిణి, పీ.హైమావతి పాల్గొన్నారు.

గ్రామాల్లో శాంతియుత వాతావరణమే లక్ష్యం

పెదపాడు: గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా అందరూ కృషి చేస్తూ స్నేహపూర్వకంగా మెలగాలని పెదపాడు ఎస్సై బీ నాగబాబు తెలిపారు. పెదపాడు మండలంలోని నాయుడు గూడెం, తోటగూడెంలో ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఫ్లెక్సీలు చించివేయడం ద్వారా ఇరువర్గాల మధ్య విభేదాలు సృష్టించేందుకు కొంతమంది ప్రయత్నిస్తుంటారని అలాంటి వాటిని నిరోధించేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులతో శాంతి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి గొడవలకు పోకుండా ముందస్తుగా చర్యల్లో భాగంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉపసర్పంచ్ కత్తుల ప్రేమావతి, ఏలూరు డివిజన్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్ గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుప్త ఫౌండేషన్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన గుప్త ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఏలూరు నగర పాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు. గుప్తా ఫౌండేషన్ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం స్థానిక వైఎంహెచ్ఏ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెదబాబు మాట్లాడుతూ 1989లో గుప్తా ఫౌండేషన్‌ను ప్రారంభించిన మడుపల్లి మోహన గుప్త అప్పటి నుంచి దేశ వ్యాప్తంగా పేరెన్నిక గన్న వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఏలూరు నగరానికి తీసుకువచ్చి సత్కరించి వారికి అవార్డులు ప్రదానం చేయడంతో ఏలూరు నగరానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. తన తండ్రి కృష్ణమూర్తి పేరిట సాహిత్య రంగంలో లబ్ధ ప్రతిష్టులైన వారికి కృష్ణమూర్తి సాహిత్య పురస్కారాన్ని అందిస్తూ సాహిత్య, కళా రంగాలకూ గుప్తా ఫౌండేషన్ సేవలను విస్తరించారన్నారు. గతేడాది అక్టోబర్ 31న మడుపల్లి మోహన గుప్త 78వ జన్మదినం సందర్భంగా విజయవాడలోని హరే కృష్ణ మూవ్‌మెంట్ ఇండియా సంస్థకు ప్రకటించిన రూ. 25 లక్షల డీడీని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పెదబాబు చేతుల మీదుగా ఆ సంస్థ ప్రతినిధులకు అందజేశారు. శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కారాన్ని రాజమండ్రికి చెందిన ప్రముఖ సాహితీవేత్త తల్లావజ్ఝుల పతంజలి శాస్త్రికి మడుపల్లి మోహన గుప్త, మల్లేశ్వరి దంపతులు అందజేసి ఆయనను దుశ్శాలువాలతో సత్కరించి ఆయనకు ప్రశంసాపత్రం, రూ. 2 లక్షల గనదు పురస్కారం అందజేశారు. దీనితో పాటు నగరంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి రూ. 1.25 లక్షల విలువైన ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను, 43 అంగుళాల స్మార్ట్ టీవీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కూచిపూడి నృత్య గురు కేవీ సత్యనారాయణ, పారిశ్రామికవేత్తలు అంబికా కృష్ణ, వేణుగోపాల్ లునాని, ఉషా బాలకృష్ణారావు పాల్గొన్నారు.



తల్లావజ్ఝుల పతంజలి శాస్త్రికి కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం అందజేస్తున్న దృశ్యం

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు వేతనాలు పెంచాలి

ఏలూరు టౌన్: ఏపీ జాతీయ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని జేఏసీ నేతలు కోరారు. విజయవాడ ఎంబీవీకే భవన్‌లో ఆదివారం ఏపీఎన్‌హెచ్‌ఎం జేఏసీ నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జేఏసీ ఛైర్మన్ దయామణి మాట్లాడుతూ మా సహచర రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏడాది కాలం నుంచి పెరిగిన వేతనాలు తీసుకుంటున్నారని, ఎన్‌హెచ్‌ఎంలోని ఉద్యోగులకు నేటికీ వేతన పెంపుదల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా ఆర్థికంగా నష్టపోతున్నా ఉత్తమ సేవలు అందిస్తూనే ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని వేతనాలు పెంపు ఉత్తర్వులు జారీ చేశాయని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగానే ఉన్నారని, ఉన్నతాధికారులు దీనిపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ గౌరవ సలహాదారు ఏవీ నాగేశ్వరరావు, జేఏసీ ట్రెజరర్ సింహాచలం, ముఖ్య సలహాదారు శీనయ్య, ఆయా జిల్లాల జేఏసీ నేతలు ఉన్నారు.

ఇంధన వనరుల పొదుపు అత్యవసరం

ఏలూరు(మెట్రో): భావితరాలకు ఇంధన వనరులు అందించాలంటే వాటిని పొదుపుగా వినియోగించుకోవడం అత్యవసరం అని జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్.ఎస్.సత్యనారాయణరాజు అన్నారు. ఆదివారం ఏలూరులో నిర్వహించిన ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని సత్యనారాయణరాజు ప్రారంభించారు. పెట్రోల్, డీజిల్ ఆదా చేయాలనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ప్రస్తుతం ఇంధన అవసరాలన్నీ ముడిచముతో ముడి పడి ఉన్నాయన్నారు. వాటి నిల్వలు పరిమితమైనందున పొదుపుగా వాడుకోవాలన్నారు. సంప్రదాయ ఇంధన వరులపై దృష్టి సారించాలన్నారు. ఇండియన్ ఆయిల్ రిటైల్ సేల్స్ అధికారి కె.సంజీవి, ఎల్‌పీజీ సేల్స్ అధికారి రామప్రసాదు, లక్ష్మణబాబు, డీలర్లు పాల్గొన్నారు.